# పత్రికా ప్రకటన

తేది:04-05-2018.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 34 మందికి జరిమానా వారిలో 8 మందికి జైలు శిక్ష

విజయవాడ నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణతో పాటు రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ముఖ్యమైన ప్రదేశాల్లో నిర్వహించిన "డ్రంక్ & డ్రైవ్" తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి, విజయవాడ 4వ ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి పట్టుబడిన 34 మంది వ్యక్తులను ది.04.05.2018వ తేది విజయవాడ 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి ముందు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమలరావు గారు వారికి రూ.73,500/-ల జరిమానా విధించగా, వారిలోని 8 మందికి జరిమానాతో పాటుగా ఇద్దరికి మూడు రోజులు, ఐదుగురికి రెండు రోజులు మరియు ఒక వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష విధించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టు బడిని వాహనాలు లారీ-1, కారులు-4, ఆటోలు-2, మోటారు సైకిళ్ళు-26 మరియు టాటా ఏ.సి-1 మొత్తం-34

మద్యం సేవించి వాహనాలు నడుపడం వలన ప్రమాదాలు సంభవించి వారికి వారు హాని చేసుకోవడమే కాకుండా, ఇతర వాహన చోదకులకు మరియు ప్రజలకు హాని జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, దీనిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

--xx--